ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు


చివ్వెంలలో ఓటేసేందుకు బారులుదీరిన ఓటర్లు


ఆత్మకూరు మండలం కోటినాయక్ తండాలో ఓటేసేందుకు బారులుదీరిన మహిళా ఓటర్లు


సూర్యాపేట : యర్కారంలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు


అర్వపల్లి పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి


ఆత్మకూరులో బారులుదీరిన ఓటర్లు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట పట్టణంతోపాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 73శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 6 గంటలకు మాక్ పోల్ నిర్వహించగా 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటల వరకు 10.55శాతం పోలింగ్ నమోదు కాగా 11 గంటల వరకు 26.90 శాతం నమోదైంది. 11 గంటల వరకు కాస్తా మందకొడిగా సాగింది. 1 గంట వరకు ఓటర్లు భారీగా బారులుదీరారు. 1గంట వరకు 48.65 శాతం పోలింగ్ నమోదైంది. మళ్లీ సాయంత్రం వరకు తక్కువ సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకు 59.20 శాతం పోలింగ్ నమోదు కాగా సాయంత్రం 6గంటల వరకు 68.95 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. సూర్యాపేట మండలంలో 73.03శాతం పోలింగ్ నమోదైంది. సోలీపేటలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి దంపతులు, రాయినిగూడెంలో సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

తిరుమలగిరి : భువనగిరి పార్లమెంటు స్థానానికి జరిగిన ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని 9 మండలాల్లో 74.00 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ అత్యధికంగా జాజిరెడ్డిగూడెం మండలంలో 77శాతం, తక్కువగా నాగారం మండలంలో 71.89 శాతం నమోదైంది. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. అడ్డగూడూరు మండలం ధర్మారంలో ఎమ్మెల్యే మందుల సామేల్ ఓటు వేశారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 308 పోలింగ్ బూత్‌లో మాజీ శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటింగ్ సరళి..

తుంగతుర్తి నియోజకవర్గంలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా మొదటి రెండు గంటల పాటు ఓటర్లు బారులుదీరారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి క్రమ క్రమంగా ఓటర్లు తగ్గిపోయారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. చివరి గంటలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మోత్కూరు మండలంలో 75.12శాతం, అడ్డగూడూరు మండలంలో 74.07శాతం, శాలిగౌరారం మండలంలో 73.20శాతం, నూతనకల్ మండలంలో 73.39శాతం, మద్దిరాల మండలంలో 72.00శాతం, తుంగతుర్తి మండలంలో 73.25 శాతం, నాగారం మండలంలో 71.89శాతం, జాజిరెడ్డిగూడెం మండలంలో 77.64శాతం, తిరుమలగిరి మండలంలో 75.69శాతం పోలింగ్ నమోదైంది.

తగ్గిన ఓటింగ్ శాతం..

నవంబర్ 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో పోలింగ్ 87.63శాతం నమోదు కాగా సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 74.00 శాతం మాత్రమే నమోదైంది.

ఓటింగ్ సరళి పరిశీలన

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తిరుమలగిరి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ట్రైనీ ఐపీఎస్

చివ్వెంల : చివ్వెంల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. వట్టిఖమ్మంపహాడ్‌లోని పోలింగ్ కేంద్రాన్ని ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా సందర్శించి పరిశీలించారు. మండల వ్యాప్తంగా 47 పోలింగ్ కేంద్రాల్లో 188 మంది సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటల వరకు 63 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మరికొంత మంది తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు క్యూలో నిలబడ్డారు. చివరకు 78.10శాతం పోలింగ్ నమోదైంది.

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూరు మండల వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. 75.71 శాతం పోలింగ్ నమోదైంది. బీజేపీ నల్లగొండ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నెమ్మికల్, గట్టికల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్ తన స్వగ్రామం నెమ్మికల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మండల కేంద్రంతోపాటు నశీంపేట పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

పెన్‌పహాడ్ : మండలంలో 79.86శాతం ఓట్లు నమోదైనట్లు ఎన్నికల అధికారి మందడి మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ రవీందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. జల్మాలకుంట తండాలో వీవీప్యాట్ 10:30గంటల నుంచి 11గంటల వరకు మొరాయించడంతో టెక్నికల్ అధికారులు వేరే వీవీ ప్యాట్ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని దోసపహాడ్, సింగారెడ్డిపాలెం, మాచారం గ్రామాల్లో డీఎస్పీ రవి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన సర్వోత్తమ్‌రెడ్డి

అనంతారం, దోసపహాడ్, నాగులపహాడ్, నారాయణగూడెం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి సందర్శించారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. తిమ్మాపురంలో 136, జాజిరెడ్డిగూడెంలో 116 పోలింగ్ బూత్‌ల నందు ఈవీఎంలు మొరాయించి కొంత ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కుంచమర్తిలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, అర్వపల్లిలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, తిమ్మాపురంలో సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, కొమ్మాలలో డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి, కోడూరులో కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల తుంగతుర్తి అసెంబ్లీ ఇన్‌చార్జ్ సామ అభిషేక్‌రెడ్డి, కొమ్మాలలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఎన్నికల విభాగం డీఎస్పీ రవీందర్‌రెడ్డి, నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి, స్థానిక ఎస్‌ఐ యాకూబ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బందోబస్తు నిర్వహించారు.

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.

పోలింగ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్..

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలను జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత పరిశీలించారు.

పోలింగ్ సరళిని తెలుసుకున్న ఎమ్మెల్యే

జాజిరెడ్డిగూడెం, అర్వపల్లిలోని పోలింగ్ బూత్‌లను సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

నూతనకల్ : భువనగిరి పార్లమెంట్ స్థానానికి నూతనకల్ మండలంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. సోమ్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని 149పోలింగ్ బూత్‌లో మాక్ పోలింగ్ సందర్భంగా ఈవీఎం కొద్దిసేపు మొరాయించింది. వెంటనే టెక్నికల్ అధికారులు స్పందించి సరిచేశారు.

నాగారం : మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం వేళల్లో ఓటర్లు ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా మధ్యాహ్నం 12గంటల తరువాత పోలింగ్ మందకొడిగా సాగింది. మధ్యాహ్నం తరువాత ఓటర్లు రాకపోవడంతో కొన్నిచోట్ల పోలింగ్ కేంద్రాలు వెలవెలబోయాయి.

మద్దిరాల : మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. కుక్కడం, గుమ్మడవెల్లి లాంటి సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ మట్టయ్య పరిశీలించారు.


తుంగతుర్తిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత


ఆత్మకూర్(ఎస్) : నశీంపేటలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సర్వోత్తమ్‌రెడ్డి


తిరుమలగిరిలో ఓటర్లతో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి


తిరుమలగిరి : తొండ గ్రామంలో వీల్ చైర్‌లో వృద్ధురాలిని తీసుకొస్తున్న సిబ్బంది


పెన్‌పహాడ్ : నారాయణగూడెంలో ఓటేసేందుకు బారులుదీరిన ఓటర్లు


మద్దిరాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న డీఎస్పీ మట్టయ్య


నాగారం : పస్తాలలో ఓటర్లు లేక వెలవెలబోతున్న పోలింగ్ కేంద్రం


నాగారంలో బారులుదీరిన ఓటర్లు


తిరుమలగిరి : తొండ గ్రామంలో..


పెన్‌పహాడ్ : లింగాలలో బారులుదీరిన ఓటర్లు


ఆత్మకూర్(ఎస్) : మక్తాకొత్తగూడెంలో..


నూతనకల్‌లో..


అర్వపల్లి : తిమ్మాపురంలో..


మద్దిరాల : కుక్కడంలో..


తుంగతుర్తి : కర్విరాలలో ఓటర్లు లేక వెలవెలబోతున్న పోలింగ్ కేంద్రం

క్లుప్తంగా

నాలుగు లక్షల మెజార్టీతో గెలుస్తాం

- మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

సూర్యాపేట : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి 4 లక్షల మెజార్టీతో గెలవబోతున్నారని మాజీమంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బేబీ మూన్ స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకుని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం ఉంచారని, రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని మద్దతు తెలుపుతున్నారన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోనూ సంపూర్ణ మెజార్టీ వస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో రూ.100 కోట్ల డబ్బులు పంపిణీ చేసి స్వల్ప మెజార్టీతో గెలిచిన జగదీష్ రెడ్డి ఈ ఎన్నికల అనంతరం నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందని తెలిపారు.

వీల్ చైర్లు లేక వృద్ధుల ఇబ్బందులు

సూర్యాపేట టౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 37, 38 రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రతి పోలింగ్ బూత్‌లో రెండు వీల్ చైర్లు ఉండాల్సి ఉండగా రెండు కేంద్రాలకు కలిపి ఒక వీల్ చైర్‌ను మాత్రమే ఏర్పాటు చేశారు. దీంతో ఓటేసేందుకు వచ్చిన వృద్ధులు, వికలాంగులు వీల్ చైర్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

సూర్యక్షేత్రంలో భజనలు


భజనలు చేస్తున్న మహిళలు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో సోమవారం భజనల కార్యక్రమాన్ని నిర్వహించారు. పెన్‌పహాడ్ మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన మహిళా భక్తబృందం ఆధ్వర్యంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణస్వామి క్షేత్ర విశిష్టత, భక్తి గీతాలను పాడారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, అర్చకులు రామశర్మ, వేణుగోపాలశర్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : కొమ్మాల గ్రామానికి చెందిన గోదల వీరమ్మ అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉండటంతో గ్రామానికి చెందిన డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి స్పందించారు. వైద్య ఖర్చులకోసం వీరమ్మకు సోమవారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఢిల్లీ నుంచి వచ్చి ఓటు వేసిన ఐఐటీ విద్యార్థి

హుజూర్‌నగర్ : ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓ విద్యార్థి ఢిల్లీ నుంచి వచ్చి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. హుజూర్‌నగర్‌కు చెందిన నిమ్మల శాంతకుమారి, వెంకటేశ్వర్ల కుమారుడు నిమ్మల అభిలోకేష్ న్యూఢిల్లీలో ఐఐటీ (సీఎస్) నాల్గవ ఏడాది చదువుతున్నాడు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి సోమవారం న్యూఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు విమానంలో వచ్చాడు. అక్కడ నుంచి బస్సులో స్వగ్రామమైన హుజూర్‌నగర్‌కు చేరుకొని తన తొలి ఓటు వేశారు. ఈ సందర్భంగా నిమ్మల అభిలోకేష్ మాట్లాడుతూ.. తన తొలి ఓటును తండ్రితో కలిసి వినియోగించుకోవడం ఆనందంగా ఉందని అన్నాడు.

గుజరాత్ నుంచి వచ్చి.. ఓటు వేసి

లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓ విద్యార్థి గుజరాత్ నుంచి వచ్చాడు. హుజూర్‌నగర్‌కు చెందిన కోట కృష్ణవేణి, శ్రావణ్‌కుమార్‌ల కుమారుడు ధన్వంత్‌కుమార్ గుజరాత్‌లోని వడోదర పారుల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం రైలు ప్రయాణం చేసి వచ్చి ఓటు వేశాడు. అనంతరం ధన్వంత్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తన ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేఖర్‌ను గెలిపించాలి


మాట్లాడుతున్న వీరపాపయ్య

అర్వపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న యాతాకుల శేఖర్‌ను గెలిపించాలని పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య కోరారు. సోమవారం అర్వపల్లిలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పేద కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివిన విద్యావంతుడు శేఖర్‌ను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలపై పోరాడుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీను, భిక్షం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు సీసీ రోడ్ల కళ


అర్వపల్లిలోని ఓ వీధిలో నిర్మించిన సీసీ రోడ్డు


బొల్లంపల్లిలో నిర్మించిన సీసీ రోడ్డు

- 14 పంచాయతీలలో పూర్తయిన నిర్మాణాలు
- రూ.1.70 కోట్లతో పనులు

అర్వపల్లి : పల్లెల్లోని వీధుల్లో సీసీ రోడ్లను నిర్మించే పనులు పూర్తి కావస్తున్నాయి. దీంతో బురదమయంగా, గుంతలమయంగా ఉన్న వీధుల సమస్యకు పరిష్కారం లభిస్తోంది. జాజిరెడ్డిగూడెం మండలంలోని గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1.70 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో మొత్తం సుమారు 6 కిలోమీటర్ల పొడవున వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా ఇప్పటికే 14 గ్రామ పంచాయతీల్లో 5 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. మిగిలిన 1 కిలోమీటర్ సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరగాల్సి ఉంది. మండలంలోని కుంచమర్తి, ఉయ్యాలవాడ, సూర్యనాయక్‌తండాలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ గ్రామాలలో పనులు జరిగితే మండల వ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు దాదాపు పూర్తయినట్లే అవుతుంది.

ఇబ్బందులు తీరనున్నాయి



చిన్నపాటి వర్షం పడినా గ్రామాల్లో వీధులు చిత్తడిగా మారి ప్రజలు ఇబ్బందులు పడేవారు. ప్రభుత్వం రూ.1.70 కోట్లు మంజూరు చేసి అన్ని గ్రామాల్లో సీసీరోడ్లను నిర్మించడం సంతోషకరం. ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో పారిశుద్ధ్య సమస్య తలెత్తదు.

– సంగు జానయ్య, కోడూరు

మిగిలిన గ్రామాల్లోనూ..



జాజిరెడ్డిగూడెం మండలంలో 17 గ్రామ పంచాయతీకు గానూ ఇప్పటికే 14 గ్రామాల్లో పనులు పూర్తి చేయించాం. మిగిలిన 3 గ్రామ పంచాయతీలలో పనులు జరిపిస్తాం. మండల వ్యాప్తంగా 5 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాం.

– అశోక్, పీఆర్ ఏఈ

ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు


సూర్యాపేటలో ఓటేసిన ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా


ఓటేసిన సంకినేని కుటుంబ సభ్యులు


ఓటేసిన రమేష్ రెడ్డి దంపతులు


ఓటేసిన బడుగుల లింగయ్యయాదవ్

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గంలో ప్రముఖులు సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలోని పోలింగ్ సెంటర్‌లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే బేబీమూన్ పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తన ఓటును వేశారు. జిల్లా కేంద్రంలో కృష్ణకాలనీలోని పోలింగ్ బూత్‌లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఆయన సతీమణితో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుడకుడలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య తన ఓటును వేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ బూత్‌లో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఆత్మకూరు మండలం బొప్పారం గ్రామంలో జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ తన ఓటును వేశారు.

నాగారం : నాగారంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య తన స్వగ్రామమైన నాగారంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జెడ్పీటీసీ కడియం ఇందిరాపరమేశ్వర్ దంపతులు తమ స్వగ్రామమైన నాగారంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాలరమేష్‌రెడ్డిలు నాగారంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

తుంగతుర్తి : పార్లమెంట్ ఎన్నికల్లో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు తన స్వగ్రామమైన తూర్పుగూడెంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.


తుంగతుర్తి : తూర్పుగూడెంలో ఓటేసిన జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపిక


మద్దిరాల : గుమ్మడవెల్లిలో ఓటేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్


నాగారంలో ఓటేసిన బీజేపీ నాయకుడు కడియం రామచంద్రయ్య, కుటుంబ సభ్యులు